# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

# ట్రిక్

-దుర్గాప్రసాద్ సర్కార్

సింహాచలం నుంచి వచ్చిన బస్సు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆగింది. జనమంతా బిలబిలమంటూ దిగిపోయారు. దోణప్పగారు కూడా దిగి బయటకు నడవసాగారు.

చెయ్యెత్తు మనిషాయన. ఆయన వయస్సు అరవై ఏళ్లు. తెలుగు మాస్టారిగా ఉద్యోగం చేసి రిటైరయ్యారు. ముగ్గుబుట్టలా పండిపోయిన జుత్తు, విశాలమైన నుదురు, అనుభవాన్ని చాటుతున్న నుదుటిమీద ముడతలు, తెల్లని వర్చస్సుతో చూడగానే గౌరవంతో చెయ్యెత్తి నమస్కరించేలా ఉంటుంది ఆయన రూపం.



నడుస్తున్న దోణప్పగారు చటుక్కున ఆగిపోయి కొంచెం దూరంలో ఉన్న గుంపుకేసి తేరిపార చూశారు.

ఆటోస్టాండ్ దగ్గరలో ఒక అమ్మాయి బేలగా నిలబడి గుడ్లనీరుతో కన్పించింది.

ఇరవై, ఇరవై రెండేళ్లుంటాయామెకి. ఎర్రని కాటన్‌శారీలో నిండుగా తాజా గులాబీలా ఉంది. ఆయనకి విషయం కనుక్కోవాలనిపించింది.

గబగబా అటు నడిచారు.

"ఏం జరిగింది?" గంభీరంగా ప్రశ్నించారు.

"పాపం ఈమె చేతిలో బ్యాగెవరో దొంగవెధవ ఎత్తుకుపోయాడు" గుంపులోని యువకుడొకడు చెప్పాడు.

"అలాగా! ఇంతకీ నువ్వు ఎక్కడికి వెళ్లాలమ్మా?" అంటూ ప్రశ్నించారు.

"చెంగల్రావుపేట" అంత దుఃఖంలో కూడా ఆమె గొంతులో సంగీతం పలికినట్టే మధురంగా ఉందామె గొంతు.

"ఎక్కడి నుంచి వస్తున్నావ్?"

"శ్రీకాకుళం నుంచి. రేపు ఆదివారం నాకు బి.ఎస్.ఆర్.బి. ఎగ్జామ్ ఉందండి. అందుకని మా ఫ్రెండ్ వాళ్ల మావయ్య అడ్రస్ ఇచ్చింది. మాకు ఇక్కడ తెలిసిన వాళ్లు, బంధువులు ఎవరూ లేరు. తీరా బస్సు దిగేసరికి అడ్రస్, డబ్బూ, హాల్ టిక్కెట్టూ

## సాక్షులు

''ఈ కేసును మీరే వాదించాలి'' అని క్లయింట్ లాయర్‌ను అడిగాడు.

''నేను వాదించడమే కాదు, సాక్షులను కూడా నేనే ఏర్పాటు చేస్తాను'' అన్నాడు లాయర్.

## ప్రేమ

''మన అబ్బాయి పక్కింటి అమ్మాయితో పీకలలోతు ప్రేమలో మునిగిపోయాడండీ'' అంది భార్య భర్తతో.

''ఈత రానివాడు అందులోకి ఎందుకు దిగాడు?'' అన్నాడు భర్త పరధ్యానంగా.

## సెల్‌ఫోన్

''సెల్‌ఫోన్ ఎప్పుడు తీసుకున్నావురా?'' అడిగాడు సుబ్బారావు స్నేహితుడిని.

''సెల్‌ఫోనా, పాడా? నేను అప్పు తీసుకున్న వాళ్లందరూ కలసి కొని ఇచ్చారు ఇది. వారికి అందుబాటులో ఉంటానని ఈ ఏర్పాటు అంతే'' అన్నాడు స్నేహితుడు.

**-చప్పు నాగేశ్వరరావు** (కాగాం)


## ఎదురుచెప్పరు?

''నేనేం తిట్టినా మా ఆయన ఎదురుచెప్పరు?'' అంది గర్వంగా సుబ్బలక్ష్మి.

''అదేంటి?'' అనడిగింది కుమారి ఆశ్చర్యంగా.

''మా ఆయనకు చెముడు'' అసలు విషయం చెప్పింది సుబ్బలక్ష్మి.

**-దేవిశ్రీ** (హైదరాబాద్)




పెట్టుకున్న నా బ్యాగ్‌ని ఎవరో లాక్కుని పారిపోయారు'' ఏడుపు గొంతుతో బదులిచ్చింది.

''అయ్యో అలాగా? అడ్రస్‌లో ఏం రాసుందో గుర్తుందా పోనీ''

''పూర్తిగా గుర్తులేదండి. ఎమ్.శ్రీనివాసరావు, చెంగల్రావుపేట, విశాఖపట్నం అన్నవే గుర్తున్నాయి. అందులో ఇంకా డోర్ నెంబర్, వీధి పేరు కూడా రాసింది మా ఫ్రెండ్. ఇంతకు ముందు ఎప్పుడూ నేను ఆ ఇంటికి కూడా వెళ్లలేదు. ఇప్పుడేం చేయాలో తోచటం లేదు'' ఆందోళనగా అంది.

'ప్చ్! వయసులో ఉన్న పిల్లకి రావల్సిన కష్టం కాదిది. తెచ్చుకున్న అడ్రస్సూ పోయి తలదాచుకోవడానికి తెలిసిన వాళ్లూ లేకపోతే ఈ మహానగరంలో ఎక్కడని ఉంటుంది. పైగా చేతిలో చిల్లిగవ్వ కూడా లేకుండా' అనుకున్నారు దోణప్పగారు.

ఈ మధ్య నగరంలో స్త్రీల పట్ల జరుగుతున్న అకృత్యాలు గుర్తుకొచ్చి ఆయన్ని ఆందోళన పరిచాయి. దాంతో అప్పటికప్పుడే ఒక నిర్ణయానికి వచ్చేసి.

''నీకు అభ్యంతరం లేకపోతే మా ఇంటికి రామ్మా. రేపు నీ పరీక్ష అయిపోగానే నేనే స్వయంగా మీ ఊరు పంపిస్తాను'' అన్నారు.

ఆమె కొన్ని క్షణాలు ఆలోచించి తరువాత 'సరే'నన్నట్లు తలూపింది.

దోణప్పగారు ముందుకు నడిచారు.

అనుసరించిందామె.

★★★

''సరస్వతీ'' అంటూ కేకేసి లోపలికి నడిచారు దోణప్పగారు.

వెంటనే సుమారు ఏభై, ఏభై అయిదేళ్ల వయసున్న స్త్రీ ఒకామె లోపలి నుంచి గుమ్మంలోకి వచ్చింది. భర్త వెనక నుంచున్న పిల్ల ఎవరా అని పరీక్షగా చూస్తుండిపోయింది.

''పాపం ఈ అమ్మాయి బస్టాండ్‌లో పర్సు పోగొట్టుకుంది. అందులోనే డబ్బూ, తాను వెళ్లవలసిన వాళ్ల అడ్రస్సు ఉండిపోయాయి. దిక్కుతోచక నిలబడిపోతే తీసుకొచ్చాను. రేపు ఈమెకి బ్యాంక్ పరీక్ష ఉందట. రాసేసి వెళ్లిపోతుంది'' వివరాలు చెప్పారు.

''రావమ్మా'' అంటూ ఆమెని లోపలికి తీసుకెళ్లారు దోణప్పగారి భార్య.

హాలుకి ఆనుకుని ఉన్న బెడ్రూముల్లో ఒక దానిలోకి నడిచి ''ఈ గదిలో నువ్వు ఉండొచ్చు. అటాచ్డ్ బాత్, గీజర్ అన్నీ ఉన్నాయి'' అన్నారు.

'అలాగే' అన్నట్టు మౌనంగా తలూపిందామె.

''నీ పేరేమిటమ్మా?''

''ప్రహసిత''.

★★★

''ఇవాళ -రేపు రోజులు బాగోలేవు. నీలాంటి ఆడపిల్లలు ఒంటరి ప్రయాణాలు చేయకూడదు. అడుగడుక్కీ ఆడవాళ్లని ఏమార్చే నికృష్టులున్నారు. పెద్దవాడిని నా మాటల్ని ఛాదస్తంగా కొట్టిపారేయకు'' ప్రహసిత వైపు చూస్తూ అన్నారు దోణప్పగారు.

ఆమె మౌనంగా ఆయన్నే చూస్తుండిపోయింది. అప్పుడే కనుచీకటి పడుతోంది. దోణప్పగారి భార్య వంటింట్లో ఉన్నారు. అదే సమయంలో ఇంట్లోకి వచ్చాడో యువకుడు.

ఎత్తుగా చురుకైన కళ్లతో పట్టుదలని సూచించే తీరయిన నాసికతో, బొద్దు మీసంతో ఎంతో మ్యాన్లీగా ఉన్నాడు. అతనికి దాదాపు ముప్పై ఏళ్లుంటాయి. వస్తూనే అతని చూపులు ప్రహసితపై పడ్డాయి.

''ఏరా వల్లభా ఈ రోజు కొంచెం ఆలస్యమైనట్లుంది'' అతన్ని చూడగానే అన్నారు దోణప్పగారు.

''మా ఆఫీసులో ఒకాయన రిటైరైతే సెండాఫ్ పార్టీ ఇచ్చాం. అందుకే లేటయింది నాన్నా'' అంటూ ప్రహసిత కేసే చూస్తూ లోపలికి నడిచాడు.

''మా అబ్బాయి వల్లభానంద్. ఆంధ్రా యూనివర్సిటీలో రీడర్‌గా పనిచేస్తున్నాడు'' చెప్పారు దోణప్పగారు.

'అలాగా' అన్నట్టు చిన్నగా తల పంకించింది ప్రహసిత.

''అవునూ ఇంతకీ ఎగ్జామ్ సెంటర్ ఎక్కడన్నావ్?'' చెప్పిందామె.

''ఓహో''

''హాల్‌టిక్కెట్ పోయింది కదా. ఇక పరీక్ష ఎలా రాయటం?'' బాధగా అంది.

''మన ప్రయత్నం మనం చేద్దాం. దేవుడి దయ ఉంటే ఆయనే మార్గం చూపుతాడు'' అంటూ ఆమెని ఓదార్చారు దోణప్పగారు.

అప్పుడే వల్లభానంద్ అక్కడికి వచ్చాడు.

''రారా వల్లభా! ఇలా కూర్చో'' సోఫాలో తన పక్కన చోటు చూపించారు దోణప్పగారు. వల్లభానంద్ వెళ్లి కూర్చున్నాడు.

''ఈమె పేరు ప్రహసిత...'' అంటూ ఆమె గురించి అంతా వివరించారు కొడుక్కి.

అతను మౌనంగా తలపంకించాడు.

ప్రహసిత అతని చూపుల్ని భరించలేనట్టు సోఫాలో అసహనంగా కదలసాగింది.

దోణప్పగారు కొడుకు చేష్టల్ని అర్థం చేసుకున్నారు. కన్నార్పకుండా అతను ప్రహసిత వంకే చూడడం... ఆ కళ్లల్లో ఆమె పట్ల కాంక్ష అన్నీ గమనించారాయన.

'వయసులో ఉన్నాడు. పైగా పెళ్లి కాలేదు. ఏదేమైనా ఇటువంటివి తాను సహించడు' అనుకుని.

"సరస్వతీ భోజనాలు పెడతావా?" అని లోపలికి చూస్తూ కేకవేశారు.

"అలాగే. మీరు కాళ్లు కడుక్కురండి" అంటూ బదులిచ్చారామె.

"లేమ్మా" అంటూ ప్రహసితకి చెప్పి పెరటి వైపు నడిచారాయన.

అతని వెనకే ఆమె నడిచింది. వాళ్లని అనుసరించాడు వల్లభానంద్. కాళ్లు కడుక్కుని డైనింగ్ టేబిల్ దగ్గరకి వెళ్లేసరికి సరస్వతిగారు మూడు నాలుగు రకాల కూరలు, పప్పు, పులుసు, పెరుగుపచ్చడి, ఆవకాయ టేబుల్ మీద సిద్ధంగా అమర్చారు.

అందరికీ కొసరి కొసరి వడ్డించసాగారు.

వల్లభానంద్ చేయి గిన్నెలో అన్నాన్ని కెలుకుతుంటే కళ్లు మాత్రం ప్రహసితని ఆపాదమస్తకం తడిమేస్తుండడం గమనించి దోణప్పగారికి కోపం వచ్చింది. అయినా బయటపడలేదు ఆయన.

భోజనాలు అయ్యాక దోణప్పగారు ఉయ్యాల బల్ల మీద హాల్లోనే నిద్రకుపక్రమించారు.

సరస్వతిగారూ హాల్లోనే ఓ మూల నేలపై మేను వాల్చారు. వల్లభానంద్, ప్రహసిత ఎవరి గదుల్లోకి వాళ్లు నడిచారు.

★★★

అర్థరాత్రి దాటింది సమయం.

దూరంగా ఎక్కడో కుక్కొక్కటి హృదయవిదారకంగా అరుస్తోంది. నిద్రపోతున్న దోణప్పగారు ఉలిక్కిపడి మేలుకున్నారు. లేస్తూనే హాల్లో ఉన్న రేడియం డయల్ వంక చూశారు. ఒంటి గంట అయింది. 'హఠాత్తుగా తనకి మెలకువ ఎందుకొచ్చేసింది? అదే పనిగా అరుస్తున్న కుక్క అరుపుకా? కాదు...ఇంకేదో శబ్దం...ఏమిటది?' అనుకున్నారు.

తెలియలేదు. చెవులు రిక్కించి విన్నారు.

ఆ శబ్దం హాల్లోనే ఉన్న ఓ బెడ్‌రూంలోంచి వస్తోంది. అది ప్రహసితకి కేటాయించిన గది.

"ఏం జరిగింది ఆమెకి?' ఆందోళన పడ్డారాయన.

ఈసారి మరింత స్పష్టంగా వినిపించింది... ప్రహసిత వెక్కివెక్కి ఏడుస్తోంది. దిగ్గున లేచి గోడకున్న స్విచ్ నొక్కారు. దాంతో హాల్లో ఉన్న ట్యూబ్‌లైట్ వెలిగి అంతటా కాంతివపరుచుకుంది.

ఆ వెలుగుకి సరస్వతిగారు కూడా నిద్రలేచారు.

దోణప్పగారు ప్రహసిత గదిని సమీపించి తలుపు తట్టబోయారు.

ఆశ్చర్యంగా లోపలి నుంచి గడియపెట్టనట్టు చేయి పడగానే తలుపువెనక్కి పరిగెత్తింది.

లోపలికి చూసిన దోణప్పగారు నిశ్చేష్టులైపోయారు. అక్కడ ప్రహసిత అర్థనగ్నంగా పడుంది. ఒంటిమీద ఉండాల్సిన చీర ఓ పక్క చుట్ట చుట్టి పడుంది. ఆమె బ్లౌజ్ చిరిగిపోయుంది. జుత్తంతా చెదిరిపోయి, తానున్న పరిస్థితి నుంచి ఎటూ కదల లేని నిస్సహాయురాల్లా అలాగే దుఃఖిస్తోంది.

"ఏం జరిగిందండి?" అప్పుడే అక్కడకి వచ్చిన సరస్వతిగారు ప్రశ్నించారు.

"ఏమీ పాలుబోవటం లేదు. వెళ్లి కనుక్కో" అంటూ ఆయన బయటే ఆగిపోయారు.

సరస్వతిగారు లోపలికెళ్తూనే షాక్ తిన్నారు.

తరువాత తనని తానే సంభాళించుకుని ప్రహసితని పొదివి పట్టుకున్నారు.

"ఏం జరిగిందమ్మా?" అంటూ ప్రశ్నించారు.

ఏడుపే సమాధానమయింది.

"ఏం జరిగింది చెప్పమ్మా. నీకేం కష్టం వచ్చింది? ఈ ఇంటికొచ్చిన వాళ్లెవరూ దుఃఖించ కూడదు. అది వారికిష్టముండదు" అంటూ లాలనగా ప్రశ్నించసాగారు.

బయట దోణప్పగారు అసహనంగా పచార్లు చేయసాగారు.

'అవునూ... ఇంత జరుగుతున్నా వల్లభుడికి మెలకువ రాలేదా?' స్వగతంలా అనుకున్నారు.

కొడుకు గదివైపు నడవబోయారు. అయితే అదే సమయంలో ప్రహసిత నోటి వెంట వల్లభుడి పేరు వినిపించి టక్కున ఆగిపోయారు.

"మా వల్లభుడా?" హిస్టీరిగ్గా అరిచారు లోపలి నుంచి సరస్వతిగారు.

"అవును" గొంతు వణుకుతుండగా చెప్పింది ప్రహసిత.

"వీల్లేదు" గట్టిగా అరిచి స్పృహ తప్పి పడిపోయారు సరస్వతిగారు.


అది చూసి తప్పనిసరి అయి లోపలికి నడిచారు దోణప్పగారు.

నీళ్లు జల్లి భార్యను లేవదీసి కూర్చోబెట్టారు.

"ఏవండీ...ఇది విన్నారా?" మళ్లీ ఏడుపు మొదలుపెట్టారు సరస్వతిగారు.


''ఏమిటది? కంగారు పడకుండా చెప్పు" అన్నారాయన.

"మన వల్లభుడు...మన వల్ల



## నిజమైన కల

అందమైన కలలు కని అవి నిజమైతే బాగుండుననుకుంటాం. తారలకీ కొన్ని కలలుంటాయి. ఆ కలలు నిజమైతే వారికి అంతకన్నా కావాల్సింది ఏముంటుంది? రాణీ ముఖర్జీ ఇప్పుడు తన కల నిజమైందంటోంది. 'ఇండస్ట్రీలోకొచ్చాక బిగ్ బి అమితాబ్‌తో కలిసి నటించాలనుకున్నాను. ఆ తరువాత గొప్ప దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీతో కలిసి ఓ సినిమా చేయాలనుకున్నాను. చాలా కాలానికి నేననుకున్నది నెరవేరింది. నాకు చాలా సంతోషంగా ఉంది. 'బ్లాక్'లో అమితాబ్‌తో పాటూ నటిస్తున్నాను 'బ్లాక్'సినిమాలో తనది విభిన్నమైన పాత్ర అని చెబుతోంది.



## గురకతో తలనొప్పి

తీవ్ర తలనొప్పితో బాధపడేవారు గురకపెట్టే అలవాటు ఉండడాన్ని గుర్తించారు వైద్యులు. గురక కారణంగా పీల్చుకునే గాలి పరిమాణం తగ్గి మెదడుకు సరఫరా అయ్యే ఆక్సిజన్‌లో కొరత ఏర్పడడం మూలంగా తలనొప్పి సమస్య తలెత్తుతున్నట్లు పరిశోధనలో తేలింది. కాబట్టి వెల్లకిలా పడుకోవడం, ఆల్కాహాల్ సేవించడం లాంటి అలవాట్లకు స్వస్తిచెప్పి గురకకు ఆస్కారం లేకుండా చూసుకోవాలి. లేదంటే వైద్యుడి సలహాపై ఈ రెండు సమస్యలు పరిష్కరించగలిగే మందులు వాడాలి.

## గుండెపోటు నిరోధించే టెస్టోస్టిరాన్

నెదర్లాండ్స్‌కు చెందిన ఇరాస్మస్ మెడికల్ సెంటర్ ఎనిమిది సంవత్సరాలపాటు ఎనిమిది వేల మంది పురుషులపై జరిపిన పరిశోధనల ద్వారా టెస్టోస్టిరాన్ అధికంగా కలిగిన పురుషులు గుండెపోటుకు గురయ్యే అవకాశాలు సన్నగిల్లుతాయని నిరూపించింది. మేల్ హార్మోన్‌గా పిలువబడే టెస్టోస్టిరాన్ లెవెల్స్ గుండెపోటుకు గురయ్యే వ్యక్తులలో తక్కువ మోతాదులో ఉండడాన్ని బట్టి ఈ విషయాన్ని ధృవీకరించడం జరిగింది. పురుషులు మేల్‌హార్మోన్ లెవెల్స్ పెంచుకోవడం కోసం వెయిట్ లిఫ్టింగ్ లాంటి రెసిస్టెన్స్ ట్రైనింగ్ పొందగలిగితే ఈ హార్మోన్ సహజసిద్ధంగానే శరీరంలో వృద్ధి చెందే అవకాశం ఉంది. కాబట్టి పురుషులు వెయిట్ లిఫ్టింగ్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

-కవిత

భుడు ఈ పిల్లని పాడు చేశాడట'' అని చెప్పి భర్త చేతుల్లో మొహం దాచుకుని ఏడుస్తూ ఉండిపోయారు. అంతే.. భూమి మధ్యకి చీలిపోయి ఆ అగాధంలోకి తాను జారిపోయినట్లు ఉక్కిరిబిక్కిరి అయిపోయారాయన.

'ఘోరం...ఘోరం జరిగిపోయింది. నిప్పులు కడిగే వంశ చరిత్ర నికృష్టమైపోయింది. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు పిల్లలకి సుఖసంతోషాలనిస్తే, ఆ పిల్లలు చేసిన పనులు వాళ్లకి తలవంపులు తెస్తాయి. దానికి తనూ అతీతుడు కాదు. తన కడుపున పుట్టి ఎంత నీచమైన పని చేశాడు వాడు...'

కోపంగా కొడుకు గదివైపు నడిచారాయన. తలుపు నెట్టుకుని లోపలికి వెళ్లారు. గదంతా ఖాళీగా వెక్కిరించింది. చేసేది లేక తిరిగి ప్రహసిత గదిలోకి నడిచారు. ఆమెతో పాటు సరస్వతిగారు కూడా రోదించసాగారు. వాళ్ల రోదనలతో ఆ గది మార్మోగసాగింది.

"దయ చేసి ఏడవకమ్మా! ఒంటరి దానివైన నీకు ఏ ప్రమాదమైతే జరక్కూడదని మా ఇంటికి తీసుకొచ్చానో ఆ ప్రమాదం మా ఇంట్లోనే జరిగింది. జరిగిన తప్పుకు నా నిర్లక్ష్యం కూడా కారణముంది. మా పెంపకం మీద అతి నమ్మకంతో మా వల్లభుడు నీ వైపు చూసే చూపులకు అర్థం తెలిసినా వాడటువంటి వాడు కాదన్న మొండిధైర్యం ప్రదర్శించాను. పర్యవసానం నువ్వనుభవించావ్. ఈ పొరపాటుకి ప్రాయశ్చిత్తం చేసుకుంటాను. నీకు అభ్యంతరం లేకపోతే నిన్ను నా కోడల్ని చేసుకుంటాను'' గంభీరంగా అన్నారు.

సరస్వతిగారు ఆశ్చర్యంగా ఆయన వంక చూశారు.

"అవును సరస్వతీ. ఆడదాని ఉసురు తరతరాలు వెంటాడుతుందట. కులమూ, మతమూ అని కూర్చుంటే మన వంశమే దెబ్బ తింటుంది'' నిజానికి అటువంటి విషయాల్లో ఆయనెంత పట్టుదలగా ఉంటారో తెల్సిన సరస్వతిగారు ఆయన తీసుకున్న ఆ నిర్ణయాన్ని నమ్మలేకపోయారు.

"నువ్వేమంటావ్?''

"మీ నిర్ణయమే నా నిర్ణయమూను'' స్థిరంగా అన్నారామె.

***

ఆ గది సరికొత్త అలంకరణలతో అలరారిపోతోంది.

పొడవైన మల్లెపూల తోరణాలతో అలంకరించబడి ఉందా గదిలోని పందిరిమంచం. అప్పుడే వెలిగించిన అగరొత్తుల సువాసన. ఎవరికైనా వలపుభావనలు రేకెత్తించేలా ఉన్నాయి.

మంచంమీది తెల్లటి దుప్పటి ఒక్కమడత కూడా నలక్కుండా స్వచ్ఛమైన కన్యలా ఉంది.

ఓ మూలన జిలేబి, మైసూర్‌పాక్, లడ్డూలు మొదలైన స్వీట్లున్నాయి.

చేతిలో పాలగ్లాసుతో ఆ గదిలోకి వచ్చింది ప్రహసిత. ఓ మూల మంచంమీద కూర్చున్న వల్లభ్ ఆమెని చూడగానే చటుక్కున లేచి ముందుకు నడిచాడు. ఆమెని సమీపించి తమకంగా హత్తుకున్నాడు. ఆ హడావుడిలో గ్లాసులోని పాలు కొంచెం ఒలికిపోయి ఇద్దర్నీ చల్లగా స్పృశించాయి.

"ఐయామ్ వెరీ హేపీ నౌ'' ఆమెని మంచం వైపు నడిపిస్తూ అన్నాడు.

"బట్ ఐయామ్ నాట్'' అందామె.

"ఎందుకని?''

"మీ అమ్మా నాన్నగారిని మోసం చేసి పెళ్లి చేసుకున్నందుకు''

"ఓ అదా? ఏం ఫర్లేదు. అలా చేయకపోతే మనమిలా ఎప్పటికీ దగ్గర కాకపోయి ఉండేవాళ్లం. భగ్న ప్రేమికుల్లా చరిత్రలో మిగిలిపోయేవాళ్లం. నీకు తెలియదు మా నాన్నగారి పట్టుదల. ఆయనకి కులాంతర వివాహాలంటే పరమ ద్వేషం. ప్రేమ పెళ్లిళ్లంటే మహా కంపరం. అందుకే మన ప్రేమ గురించి ఆయనకి తెలియనివ్వకుండా నీతో ఆ నాటకం ఆడించాల్సి వచ్చింది. దేనికదే చెప్పుకోవాలి. ఆయన తన వల్ల ఏదయినా పొరపాటు జరిగితే మాత్రం దాన్ని సరిదిద్దుకోవడానికి ప్రాణమైనా ఇస్తారు. ఆ సంగతి తెలిసే వాళ్ల ముందు తలెత్తుకోలేనని తెలిసినా ఈ డ్రామా ఆడాను. ఎనీ హౌ వి ఆర్ విన్నర్స్'' సంతోషంగా అన్నాడు.

"ఏమో బాబూ మీరెన్నయినా చెప్పండి. ఆ రోజు మాత్రం నాకు చాలా భయమేసింది. మీరు చెప్పినట్లు నటిస్తున్నానే కానీ ఒళ్లంతా భయంతో వణికిపోయింది. మన ట్రిక్ సక్సెసవుతుందని అనుకోలేదు.''

"జరిగిపోయింది తలచుకోవడమెందుకు? మనం ఆడిన నాటకంలోని పాత్రధారులంతా భేషుగ్గా నటించారు. బస్టాండ్‌లో గుంపుగా నటించిన మా కాలేజీమేట్స్ నుంచీ హీరో హీరోయిన్లమైన మనిద్దరి దాకా. దాంతో కథ సుఖాంతమయింది. అది కంచికి, మనం అదిగో బెడ్‌మీదికి'' అన్నాడతను. అతని మాటలకి అందంగా నవ్విందామె.

అప్పటిదాకా కిటికీలోంచి అదంతా గమనిస్తున్న వెన్నెలరేడు తర్వాత జరగబోయేది చూడటానికి సిగ్గుపడినట్లు మబ్బులచాటుకు తప్పుకున్నాడు.

★

